**Lang. Code : 18**

# TAJ 19-I

**प्रश्न-पत्र I / PAPER I**

**तेलुगु भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग IV & V / PART IV & V**

परीक्षा पुस्तिका संकेत
**Test Booklet Code**

**P**

परीक्षा पुस्तिका संख्या
**Test Booklet No.**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **P**. यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा I - (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा II - (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **P**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :
अनुक्रमांक : (अंकों में) ____________________
Roll Number : in figures
: (शब्दों में) ____________________
: in words
परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :
परीक्षार्थी के हस्ताक्षर : ____________ निरीक्षक के हस्ताक्षर : ____________
Candidate's Signature : Invigilator's Signature :
Facsimile signature stamp of
Centre Superintendent ____________________

P

**Lang. Code : 18**

# TAJ 19-I

పరీక్ష పుస్తక సంకేతం

**P**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

**ప్రశ్న పత్రం I**
**తెలుగు భాష సప్లిమెంట్**
**భాగము IV మరియు V**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **P.** జవాబు పత్రాలలో సైడ్**-2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   భాగం IV : భాష I — (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం V : భాష II — (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of

Centre Superintendent ____________________

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని (ప్రశ్న సంఖ్య 91-120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120],** if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

## భాగము – IV

## భాష –I

## తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష – I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

మనం గోర్జినీని గీసిన 'స్లీపింగ్ వీనస్' తైలవర్ణ రూప చిత్రాన్ని చూడకపోవచ్చు. టిటాన్ రూపించిన 'వర్జిన్' ఊహా చిత్రాన్నీ చూసి ఉండకపోవచ్చు. ఏంజిలో బ్రోంజినో 'వీనస్ క్యూపిడ్' విరచిత చిత్రకళనూ చూడకకపోవచ్చు. అలాగే లియొనార్ ద విన్సీ 'మోనాలిసా' ను చూచి ఉన్నా, 'మడోన్నా' చిత్రాన్ని చూడడం సాధ్యపడకపోవచ్చు. అలాగే మైఖేల్ ఏంజిలో సూర్యచంద్రుల సృష్టినీ, టింటిరెట్టో 'త్రీగ్రేసెస్' చిత్రాన్నీ చూసి ఉండకపోవచ్చు. కాని తెలుగు చిత్రకళారంగంలో లబ్ధప్రతిష్ఠుడైన వ్యంగ్య చిత్రకారుడూ, డిజైనరూ అయిన పలు పత్రికలకు, మ్యాగజైన్లకు, గ్రంథాలకూ, ప్రజా ఉద్యమ ప్రచారకులకూ అర్థవంతమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక, సమస్యలపై అగణిత సంఖ్యలో కార్టూన్లూ, క్యారికేచర్లూ, బొమ్మలూ, రేఖచిత్రాలూ, పోస్టర్లూ వేయడంలో ఘనాపాటీ అయిన మోహన్ ఎప్పటికప్పుడు నూతన కళాసృష్టిని అభిలషించినవాడూ, తనదైన శైలిలో దూసుకుపోతున్న ఆధునిక యువ చిత్రకారులలో ప్రసిద్ధుడూ, హైటెక్ పెయింటింగ్‌లో కూడా హైస్పీడ్‌లో దూసుకువచ్చాడు. ఆధునిక చిత్ర కళారంగంలోని వైవిధ్యాలన్నింటినీ స్పృశించుతున్నాడు. తెలుగునాట 'చలనకళ' అనదగిన 'యానిమేషన్' చిత్రకళాసృష్టిలో తొలిపాదం మోపినవాడుగానే, గాక హైటెక్ చిత్రకళలో తాజాగా ఒక వినూత్న ప్రయోగం చేశాడు. ఒక ప్రచురణ సంస్థ కొత్తగా ప్రచురించిన క్యాలండర్ ఇటీవల దేశంలో వెలువడిన క్యాలండర్‌లు అన్నింటిలోకి ప్రమాణాలలో, పరికల్పనలో అగ్రేసర స్థానంలో నిలుస్తుందనిపించింది. రోమన్లు తమ తొలిమాసాన్ని మాత్రమే 'క్యాలండే' అని పిలుచుకోవడం ద్వారా క్యాలండర్‌కు అనంతర దశలో ఆ పేరువచ్చి ఉండవచ్చు ! కాని మన మోహన్ రూపించిన క్యాలండర్ చిత్రకళ ఇంకా విశిష్టమైనది. అతడు పన్నెండు మాసాలనూ ఆరు రుతువులుగా విభజించుకుని ఒక్కొక్క రుతువుకు ప్రకృతిమాతతో అనుసంధానం చేసి విభిన్న రంగుల సమ్మిశ్రమంతో రాగరంజితంగా చిత్రించాడు. కనుల పండువుగా 'చక్షూరాగాలు' పలికించాడు. తనకు తోచిన రేఖలతోనే పని గాని తను 'లక్ష్మణ రేఖ' లంటూ లేవని నిరూపించాడు.

నిత్యవర్ణ ప్రపూరితమైన ప్రకృతిని మించిన రంగులను ఎంత హైటెక్ కళ అయినా, కంప్యూటర్ చిప్ అయినా కొత్తగా అందించలేదు. విభిన్న రంగులలో కలర్ 'వేరియేషన్స్'తో కాంబినేషన్స్‌ను చిత్రకారుడు అందిస్తాడే గాని ప్రకృతి మాతృకనే 'కరప్ట్' చేయలేడు. ఈ కాంబినేషన్ కళలో కూడా మోహన్ ఈ క్యాలండర్‌లో పరసీమలు చూపించాడా అని చూపరులకు అనిపిస్తుంది. ప్రజా కళల్లో భాగంగా ఒక పాపులర్ కవితకు భావచిత్రాలు అందించడం పారిస్ కమ్యూన్ నాటికే (1871) ప్రయోగంలోకి వచ్చింది. మన మోహన్ ఈ క్యాలండర్‌లో తెలుగు కవుల, తాత్త్వికుల భావనా స్రవంతిలోకి తొంగి చూడకుండా ఆరు రుతువులకు వేసిన చిత్రాలలో, మానవ, మానవేతర ప్రకృతిని ప్రతిబింబించిన రూపాలలో ప్రధానంగా పాశ్చాత్య భావుకుల కవన ఝరిలో జాలువారిన సుందర భావాలకు ప్రాధాన్యమివ్వడానికి కారణం, బహుశా మన ఇతర ప్రసిద్ధ చిత్రకారులలో పెక్కుమంది పురాణ గాథలనూ, రామాయణ, భారత కథా స్రవంతినీ ఆకారాలుగా చేసుకుని కథా చిత్రాలను ఇప్పటికే గీసి, గీసి పాప్యులరైజ్ చేసి ఉండడం కావొచ్చు. ఈ నానావర్ణ సమంచితంగా కాంతులీనుత్య దర్శనమిస్తున్న మోహన్ సరికొత్త కాల్యండర్ చిత్రీకరణకు ప్రోద్బలం చేసిన పద కవితలు – టెన్నిసన్, ఆర్కిబాల్, నెన్నెత్‌లెస్లీ, ఉమర్ ఖయ్యామ్ కలాల నుంచి జాలువారిన కొన్ని అణిముత్యాలు అతని రేఖ దేశీయం, ఊహ విశ్వమోహనం, భావన సార్వకాలీనం ! ఈ చిరు 'ముత్యాల సరాల' ఎంపిక టి. శివాజీది కాగా, డిజైన్, కలర్ కూర్పు మస్తాన్‌ది కాగా మొత్తం క్యాలండర్‌ను ఇంద్రధనస్సులా దీపించేట్టు హైటెక్ కుంచె మెరుగులతో "రోచిర్నివహం" గా దిద్ది తీర్చిన చిత్రకారుడు మోహన్ ! కాల్యండర్ల "అలంకరణ కళ" లో (డెకొరేటి ఆర్ట్) మోహన్ కాల్యండర్‌ను ఒక "మాస్టర్ పీస్" గా పేర్కొనడం అతిశయోక్తి కాబోదు.

**91.** యానిమేషన్ కళలో తొలి పాదం మోపిన వారు
(1) బ్రెంజిన్
(2) మోహన్
(3) టి శివాజీ
(4) మైఖేల్ ఏంజిలో

**92.** పోస్టర్లు వేయడంలో ఘనాపాటీ ఎవరు ?
(1) టెన్నిసన్
(2) ఉమర్ ఖయ్యూం
(3) మోహన్
(4) ఆర్కిబాల్

**93.** 'స్లీపింగ్ వీనస్' తైల వర్ణ చిత్రం వీరిది
(1) మోహన్
(2) ఏంజలో బ్రోంజినో
(3) టింటి రెట్టో
(4) గోర్జినీ

**94.** ఏంజలో బ్రోంజినో విరచిత చిత్రం
(1) వీనస్ క్యూపిడ్
(2) వర్జిన్
(3) మోనాలిసా
(4) త్రీ గ్రేసెస్

95. త్రీ గ్రేసెస్ అనేది ఒక
(1) చలన చిత్రం
(2) క్యాలెండర్
(3) చిత్రం (పెయింటింగ్)
(4) అలంకరణ కళ (డెకరేటివ్ ఆర్ట్)

96. ఈ క్రింది వారిలో వ్యంగ్య చిత్రకారుడు
(1) మోహన్
(2) టెన్నిసన్
(3) పారిస్ కమ్యూన్
(4) నెన్నెత్ లెస్లీ

97. సూర్యచంద్రుల సృష్టి ఎవరిది ?
(1) మోహన్
(2) మైఖేల్ ఏంజిలో
(3) టింటి రెట్టో
(4) టి. శివాజీ

98. మోహన్ భావన
(1) దేశీయం
(2) విశ్వమోహనం
(3) సార్వకాలీనం
(4) ముత్యాల సరం

99. డిజైన్, కలర్, కూర్పు ఎవరిది ?
(1) టి. శివాజీ
(2) పారిస్ కమ్యూన్
(3) గోర్జినీ
(4) మస్తాన్

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన పద్యభాగము చదివి, ఇవ్వబడిన ప్రశ్నల **100** నుండి **105** కు సరియైన సమాధానాలు రాయండి.

తల(చిన డెందము కందును,
బలికిన నోరెల్ల(బొక్కు(, బ్రభ సూచిన రె
ప్పలు కమరు నన(గ( బటుతర
విలయానలభాతి నెండ వేసవి( గా(చెన్.

100. 'విలయానల' పదములోని సంధి
(1) సవర్ణదీర్ఘ సంధి
(2) గుణ సంధి
(3) వృద్ధి సంధి
(4) త్రిక సంధి

101. 'ప్రభ' అన్న పదమునకు అర్థం
(1) ప్రళయము (2) విలయము
(3) చీకటి (4) వెలుగు

102. ఈ పద్యం దేనిని వర్ణిస్తున్నది ?
(1) వర్ష ఋతువు
(2) శిశిర ఋతువు
(3) శరదృతువు
(4) గ్రీష్మ ఋతువు

103. 'నోరెల్లన్' పదాన్ని విడదీయండి.
(1) నో + ఎల్లన్
(2) నోర + ఎల్లన్
(3) నోరు + ఎల్లన్
(4) నో + ర + ఎల్లన్

104. ఈ పద్యంలోని అలంకారము ______
(1) రూపకం
(2) ఉత్ప్రేక్ష
(3) అర్థాంతరన్యాసము
(4) ఉపమ

105. 'బటుతర' లోని గణము ఏది ?
(1) నగము (2) నలము
(3) సలము (4) సగము

**106.** ఒకటవ తరగతి భాషా పాఠ్యపుస్తకం వర్ణమాలతో మొదలై రెండక్షర పదాలు, త్ర్యక్షర పదాలు, ఆ తరువాత కథలు, కవితలలో కూడి ఉన్నది. ఈ పాఠ్యపుస్తకంలో పాటింపబడిన విధానం ఏది ?

(1) క్రింది నుంచి పైకి విధానం (Bottom up approach)

(2) పై నుంచి క్రిందకు విధానం (Top down approach)

(3) క్రమశిక్షణాయుత విధానం (Disciplinary approach)

(4) కరిక్యులమ్ ఫ్రేం వర్క్ విధానం (Curriculam frame work approach)

**107.** పఠన వైకల్యం అనేది ____

(1) Dyslexia

(2) Dysgraphia

(3) Dyscalculia

(4) Dysphoria

**108.** లేఖనాన్ని భాషా తరగతి గదిలో మొదలు పెట్టేందుకు ఉపాధ్యాయుడు చేయాల్సింది

(1) ఇచ్చిన అంశం గురించి మేధోమథనం జరపమని విద్యార్థులను అడగాలి.

(2) నల్లబల్ల మీద రాయబడిన అంశానికి సంబంధించిన పేరా గ్రాపును కాపీ చేసుకోమని విద్యార్థులను కోరాలి.

(3) పాఠశాలకు రాకముందు వివిధ పేరాగ్రాఫులను విద్యార్థులు చదవమని కోరాలి.

(4) మంచి దస్తూరీతో రాయమని విద్యార్థలను అడగాలి.

**109.** ఒక పిల్లవాడు మాతృభాషను ప్రాథమికంగా ఈ పద్ధతిలో సముపార్జిస్తాడు ______

(1) వినటం ద్వారా

(2) మాట్లాడటం ద్వారా

(3) లేఖనం ద్వారా

(4) ఒక నియత అభ్యసన వాతావరణం ద్వారా

**110.** ఈక్రింది వాటిలో ఏది ఉత్పాదక నైపుణ్యం క్రిందికి వస్తుంది ?

(1) పఠనం మరియు లేఖనం

(2) పఠనం మరియు శ్రవణం

(3) భాషణం మరియు లేఖనం

(4) భాషణం మరియు శ్రవణం

**111.** కరుణ, మూడవ తరగతి ఉపాధ్యాయురాలు. ఒక పద్యాన్ని బోధించాక విద్యార్థులకు కొన్ని అభ్యాసాలను ఇవ్వదలచింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలంటే ఈ క్రింది వాటిలో ఆమె దేనిని ఎంచుకోవలసి ఉంటుంది ?

(1) పద్యం క్రింద ఉన్న ప్రశ్నలకు సమాధానాలు వ్రాయమని అడగటం.

(2) విద్యార్థులు బృందాలుగా ఆ పద్యం గురించి అన్వయాలను సమర్పించమని కోరటం.

(3) విద్యార్థులు ఆ పద్యంలోని ప్రతి పంక్తిని కంఠస్థం చేయమని చెప్పటం.

(4) ఆ పద్యంలో ఉన్న కొత్త పదాలను వాక్యాలలో ప్రయోగించమని అడగటం.

**112.** బాషా సముపార్జన విషయంగా ఈ క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) భాషను సముపార్జించడానికి పిల్లలకు అంతర్గత సామర్థ్యం (innate ability) ఉండదు.

(2) పిల్లలు పాఠశాలకు వచ్చినప్పుడే భాష నేర్చుకుంటారు.

(3) భాషా సంపాదనకు ప్రతి విద్యార్థికి అంతర్గత సామర్థ్యం ఉంటుంది.

(4) పిల్లలు విభిన్న వనరుల ద్వారా భాష నేర్చుకుంటారు.

**113.** భాష నేర్చుకోవడానికి ఈ క్రింది వాటిలో ఏది అత్యంత ప్రధానమైంది ?

(1) బోధన, అభ్యసన సాధనాలు (TLM) వాడటం.

(2) సామాజిక సంవాదం Social Interaction).

(3) పుస్తకాలు చదవటం.

(4) సినిమాలు, నాటకాలు చూడటం.

**114.** ఒక అధ్యాయంలో ఒక బొమ్మ లేదా దృశ్య చిత్రణను ఇందు కోసం వాడతారు.

(1) పాఠ్యపుస్తకంలోని అధ్యాయాలలో బొమ్మలు, దృశ్య చిత్రణలు వాడటం అనేది ఒక ధోరణి.

(2) ఇది పాఠ్యపుస్తకాన్ని ఆకర్షణీయం చేస్తుంది.

(3) ఇది పుస్తకంలోని అమూర్త భావనలు అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది.

(4) ఒక అధ్యాయం రాయటం కంటే, బొమ్మలు వేయటం సులభం.

**115.** విద్యార్థులను మంచి రచయితలుగా మార్చాలంటే ఉపాధ్యాయులు రచన విషయంగా ఏ దృక్కోణం మీద అత్యధికంగా దృష్టిసారించాలి ?

(1) చేతి రాత

(2) వ్యాకరణం

(3) అభి వ్యక్తీకరణ

(4) పద పరిమితి

**116.** Dyslexia అనేది దీనితో సంబంధం కలిగి ఉన్నటువంటిది.

(1) మానసిక వైకల్యం

(2) ప్రవర్తనా వైకల్యం

(3) గణితశాస్త్ర వైకల్యం

(4) పఠన వైకల్యం

**117.** పాఠ్యపుస్తకం చదివేటప్పుడు ఈ క్రింది వాటిలో ఏది చాలా ప్రధానం ?

(1) సరియైన ఉచ్చారణతో చదవటం.

(2) అన్ని విరామ చిహ్నాలను సరియై విధంగా వాడటం.

(3) పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవటం.

(4) వేగంగా పఠించటం.

**118.** తాషా రెండవ తరగతి బోధకురాలు. విద్యార్థుల పద జ్ఞానాన్ని పెంపొందింప చేయటంలో చాలా ఒత్తిడి పెడుతుంది. పద జ్ఞానం పెంపొందాలంటే ఈ క్రింది వాటిలో ఏది అత్యుత్తమ వ్యూహం ?

(1) విద్యార్థులు కొత్త అధ్యాయం చదివే ముందు అన్ని కొత్త పదాలను కంఠస్థం చేయటం.

(2) ఇచ్చిన సందర్భాన్ని బట్టి కొత్త పదాల అర్థాలను విద్యార్థులు ఊహించటం.

(3) ప్రతి క్రొత్త లేదా కఠిన పదానికి అర్థం విషయంగా నిఘంటువును సంప్రదిస్తారు విద్యార్థులు.

(4) విద్యార్థులు అన్ని క్రొత్త లేదా కఠిన పదాలను ఆయా అధ్యాయాలలో క్రీగీతలతో గుర్తించి, ఆపైన వాటి అర్థాలను కంఠస్థం చేయటం.

**119.** ఒక ఉపాధ్యాయురాలు రెండవ తరగతి విద్యార్థులకు ఆసక్తికరంగా వివిధ భావ భంగిమలతో, అభివ్యక్తితో కథను చెపుతున్నది. కథ చెప్పటం ముగించాక ఆమె కొంత మంది విద్యార్థులను ఆ కథను తిరిగి తమ మాటలలో చెప్పమని కోరింది. వారిని ఏ విషయంగా ఆమె అంచనా వేస్తున్నది ?

(1) శ్రవణ అవగాహన (Listening Comprehension)

(2) భాషణ అవగాహన (Speaking Comprehension)

(3) పఠన అవగాహన (Reading Comprehension)

(4) లేఖన అవగాహన (Writing Comprehension)

**120.** ప్రచురణ సమృద్ధి (Print-rich) వాతావరణం గల తరగతి గది అనగా ______

(1) తరగతి గది గోడలు రంగులమయమై ఉండటం.

(2) బోధించిన విషయ సంబంధిత లిఖిత సామగ్రిని తరగతి గది గోడలకు అంటించడం.

(3) పెద్ద పెద్ద అక్షరాలలో వర్ణమాలను అంటించడం.

(4) ఆకర్షణీయ కవితలను రంగు రంగుల చిత్రాలతో గోడల మీద వేయడం.

**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - V లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150],** if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

## భాగము – V

## భాష – II

## తెలుగు

**IMPORTANT : అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచనలు :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **121** నుండి **128** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

తపాలా బిళ్ళలు రెండు రకాలు. 1. డెఫినిటివ్స్ (రెగ్యులర్ స్టాంపులు), 2. కామ్మెమొరేటివ్ (జ్ఞాపకార్థ స్టాంపులు) ఇప్పటి వరకు మనదేశంలో సుమారు 9 సిరీస్‌లలో డెఫినిటివ్స్ విడుదలయితే ఒక్కటి కూడా తెలుగు వారికి సంబంధించినది లేదు. డెఫినిటివ్స్ నిత్యవాడకం కోసం అన్ని తపాలా కార్యాలయాలలో అమ్ముతారు. వీటిని మరల మరల ముద్రిస్తారు.

జ్ఞాపకార్థ స్టాంపులు వివిధరంగాలలో ప్రసిద్ధిపొంది, సేవలు చేసి, దేశాభివృద్ధి కోసం జాతీయ, అంతర్జాతీయ రంగాలలో సేవలందించిన విశిష్ట వ్యక్తుల శత జయంతి ఉత్సవాలు లేదా ఆయా వ్యక్తుల విజయోత్సవాల సందర్భంలో గాని విడుదలచేస్తారు. ఇవి ఒక్కసారి మాత్రమే విడుదలవుతాయి. మళ్ళీ మళ్ళీ ముద్రించడం జరగదు. వీటిని ఎంపికచేసిన తపాలా కార్యాలయాలలోని ఫిలాటలిక్ కేంద్రాలలోను, ఫిలాటలిక్ బ్యూరోలలోను అమ్ముతారు. కాలానుగుణంగా జరిగే జిల్లా, రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో జరిగే స్టాంపుల ప్రదర్శన మరియు పోటీల సందర్భంగా కూడా వీటి అమ్మకాలు జరుగుతాయి. వీటికి ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక విలువ వుంటుంది. వీటి లభ్యతనుబట్టి సామాజిక, ఆర్థిక విలువలు పెరుగుతా . కొన్ని సందర్భాలలో తపాలాబిళ్ల కోట్లకు పడగలెత్తుతుంది. ఇటువంటి తపాలాబిళ్ళలో ఇమిడిన తెలుగు వెలుగులను ఒక్కసారి చూద్దాం.

తెలుగు సాహిత్య భాషను సుసంపన్నంచేసి పండిత సాంప్రదాయాన్ని వదిలి పామర జనరంజకమయిన రీతిలో జానపద సాహిత్యంలోని పదాలను చొప్పించి సంకీర్తనలు రచించిన 'పద కవితా పితామహుడు' అన్నమయ్య స్మారక తపాలా బిళ్ళ 2004 మార్చి 18వ తేదీన విడుదలయింది. 2007 వ సంవత్సరాన్ని అన్నమయ్య సంవత్సరంగా పాటించమని తిరుమల తిరుపతి దేవస్థానము వారు పిలుపునిచ్చారు.

మనదేశ రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతి, మహా మహోపాధ్యాయుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కులపతి, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి పేదరికం వల్ల విద్యార్థిగా వెళ్ళలేక పోయినప్పటికీ – తొలి భారతీయ (తెలుగు) ఆచార్యుడిగా వెళ్ళి, ప్రపంచ ప్రసిద్ధి పొందిన తత్వవేత్త, నియంత స్టాలిన్ ప్రశంసలనే అందుకున్న మన నెల్లూరు జిల్లా

'సర్వేపల్లి' వంశీయుడు స్వర్గీయ రాధాకృష్ణన్ మహాశయుని జ్ఞాపకార్థము ది. 05-09-1967వ తేదీన ఒకటి, ది 11-9-1989వ తేదీన ఆయన శతజయంతి సందర్భంగా మరొకటి స్మారక తపాలబిళ్ళలు విడుద అయినాయి.

మన దేశ మూడవ రాష్ట్రపతి, ప్రముఖ న్యాయవాది, దేశ భక్తుడు, మన హైదరాబాదు లోనే పుట్టి బాల్యము, విద్యాభ్యాసం చేసిన డా॥ జాకీర్ హుస్సేన్ ప్రముఖ విద్యావేత్త కూడా ! పదవిలో ఉండగానే మరణించిన తొలి రాష్ట్రపతి అయిన స్వర్గీయ జాకీర్ హుస్సేన్ జ్ఞాపకార్థము ది 11-6-1968 వ తేదీన ఒకటి, ది. 03-05-1998 వ తేదీన మరొకటి స్మారక తపాలాబిళ్ళలు విడుదల అయినాయి. డా॥ జాకీర్ హుస్సేన్ రాష్ట్రపతి పదవీ కాలంలోనే మరణించిన విషయం ప్రపంచానికి గుర్తుండేందుకు గాను కుర్చీలో కూర్చుని వున్న జాకీర్ హుస్సేన్ తపాలాబిళ్ళను విడుదల చేయడం జరిగింది.

మనదేశ నాల్గవ రాష్ట్రపతి, స్వాతంత్ర్యం రాక ముందు ఉమ్మడి మదరాసు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి, వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేసినవారు, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన కార్మిక నాయకుడు - 'ఇండస్ట్రియల్ రిలేషన్స్' 'లేబర్ ప్రాబ్లమ్స్ ఇన్ ఇండియన్ ఇండస్ట్రీస్' గ్రంథాల ద్వారా కార్మిక పక్షపాతి అని నిరూపించుకున్నవారు; 'అంతరాత్మ ప్రబోధం' నినాదంతో (స్వర్గీయ ఇందిరాగాంధి పరోక్ష సమ్మతి ద్వారా) దేశాధ్యక్షులయిన 'శ్రీ వరాహగిరి వెంకటగిరి' స్మారక తపాలబిళ్ళ 1974 ఆగష్టు 24న విడుదలయింది.

తెలుగునాట పుట్టి, తంజావూరులో నివసించి, అజరామర మయిన కృతులను రచియించి, దక్షిణ భారతదేశ భక్తుల మనుసులను దోచుకున్న రామభక్తుడు 'త్యాగయ్య' స్మారక తపాలాబిళ్ళను 1961 జనవరి 06వ తేదీన విడుదల చేశారు.

చక్కటి ఉపమానాలు, ఉదాహరణలు, పలుకుబడులను, తేటతెలుగు సామెతలను చొప్పించి 'మేడి పండులా మెరిసే సంఘం గుట్టువిప్పి' – 'ఆటవెలది' పద్యాలలో తెలుగు భాష సహజ సౌందర్యానికి వన్నె తెచ్చిన 'యోగి వేమన' 300వ జయంతి సందర్భంగా 1972 అక్టోబరు 16వ తేదీన స్మారక తపాలా బిళ్ళ విడుదలయింది.

**121.** శ్రీవరాహగిరి వెంకటగిరి స్మారక తపాలా బిళ్ళ విడుదలైన సంవత్సరం
(1) 24 ఆగస్ట్ 1974
(2) 6 జనవరి 1961
(3) 5 సెప్టెంబర్ 1967
(4) 11 జూన్ 1968

**122.** 1972 అక్టోబర్ 16న ఎవరి స్మారక తపాలా బిళ్ళ విడుదలయ్యింది ?
(1) జాకీర్ హుస్సేన్
(2) సర్వేపల్లి రాధాకృష్ణన్
(3) త్యాగయ్య
(4) యోగి వేమన

**123.** జాకీర్ హుస్సేన్ జ్ఞాపకార్థం రెండవసారి స్మారక తపాలా బిళ్ళ విడుదలైన తేదీ
(1) 11-06-1968
(2) 3-05-1998
(3) 5-09-1967
(4) 11-09-1989

**124.** త్యాగయ్య స్మారక తపాలా బిళ్ళ ఏ తేదీన విడుదలయ్యింది.

(1) 6 జనవరి, 1961

(2) 16 అక్టోబర్ 1972

(3) 18 మార్చి 2004

(4) 24 ఆగస్ట్ 1974

**125.** ఈ క్రింది వారిలో స్టాలిన్ ప్రశంసలను అందుకున్నదెవరు ?

(1) ఇందిరా గాంధీ

(2) వరాహగిరి వెంకటగిరి

(3) జాకీర్ హుస్సేన్

(4) సర్వేపల్లి రాధాకృష్ణన్

**126.** మనదేశ మొదటి ఉప రాష్ట్రపతి ________

(1) ఎస్. రాధాకృష్ణన్

(2) జాకీర్ హుస్సేన్

(3) వరాహగిరి వెంకటగిరి

(4) ఇందిరా గాంధీ

**127.** పదవిలో ఉండగా మరణించిన తొలి రాష్ట్రపతి ఎవరు ?

(1) జాకీర్ హుస్సేన్

(2) వరాహగిరి వెంకటగిరి

(3) సర్వేపల్లి రాధాకృష్ణన్

(4) స్టాలిన్

**128.** ఏ సంవత్సరాన్ని అన్నమయ్య సంవత్సరంగా పాటించమని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది ?

(1) 2004 (2) 2007

(3) 1967 (4) 1989

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన అంశాన్ని చదివి, **129** నుండి **135** వరకు గల ప్రశ్నలకు సమాధానం రాయండి.

కళలోగాని, జీవితంలో గానీ వాస్తవికతకు రావలసినంత గౌరవప్రదమైన హోదా వచ్చినట్లు కనిపించదు అని శ్రీ శ్రీ స్వీయచరిత్ర 'అనంతం' లో అభిప్రాయపడతారు. మరి పచ్చివాస్తవికతను వివరించే శాస్త్ర విజ్ఞానాలకూ, విజ్ఞానవేత్తలకూ ప్రాచుర్యం వుందా ? వర్తమాన సమాజంలో కళలు, సాహిత్యం,. నాటకం, విజ్ఞానశాస్త్రం వంటి రంగాలలో ఎంతో పేరు తెచ్చుకున్న వారు కూడా యువతరానికి ఆదర్శ మూర్తులుగా గోచరించడంలేదని ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. సి.ఎన్.ఆర్. రావు 2006 నవంబర్‌లో 'హిందూ'లో రాసిన వ్యాసంలో అభిప్రాయపడ్డారు. మనిషికి నేరుగా దోహదపడేదీ, అనునిత్యం తోడ్పడేది – శాస్త్రసాంకేతిక రంగం. ఆరోగ్యం, ఆహారం తయారీ, రవాణా, సమాచారం చేరవేయడం, వినోదం వంటి రంగాలలో గత వందేళ్ళలో వచ్చిన ప్రగతి ఎంతో వేరుగా చెప్పనక్కరలేదు. కానీ, శాస్త్రసాంకేతిక రంగాలంటే అంత ఆకర్షణ సగటు మనిషికి వుండటం లేదు. నేడు ఐటి, కంప్యూటర్ ఉద్యోగాల పట్ల మోజు కేవలం దానివల్ల వచ్చే డబ్బులు కొరకే ! అందుకే పదిమంది భారతీయ శాస్త్రవేత్తల పేర్లు పేర్కొనమంటే ఎంతమంది చెప్పగలరు ? అదే తెలుగు శాస్త్రవేత్తలంటే మరీ కష్టం గదా! కానీ –

వాస్తవం చెప్పుకోవడానికి యిబ్బందిగా వుంటుంది!

చరిత్ర కందని అమరవీరులని ఆంధ్రప్రభ వారపత్రికలో మూడు దశాబ్దాల క్రితం చాలా మందిని పరిచయం చేశారు. అదే రీతిలో చరిత్రలో చెదరిపోయిన శాస్త్రవేత్తలని చెప్పుకోదగ్గ మహనీయులు చాలా మంది వున్నారు. కానీ అటువంటి ప్రయత్నమే జరగడం లేదు. 'వజ్రభారతి' లో శాస్త్ర సాంకేతికరంగంలో రాణించిన సైన్సు మహనీయుల గురించి చేర్చడం మహాదానందకరమైన అంశం. నిజానికి సిద్ధంగా సమాచారం లభ్యంకావడం లేదు. 1993లో 'సైన్స్ రిపోర్ట్' మాసపత్రిక 'అన్‌సంగ్ మెన్ అఫ్ సైన్స్' అనే శీర్షికలో మరుగునపడిన మహాశాస్త్రవేత్తలు పన్నెండు మందిని పరిచయం చేసింది. అందులో ఒకరు యల్లాప్రగడ సుబ్బారావు. మరొకరు కోలాచల సీతారామయ్య. యల్లాప్రగడ టెట్రాసైక్లిన్ రూపొందించిన భీమవరానికి చెందిన శాస్త్రవేత్త. 1895 జనవరి 12న జన్మించిన సుబ్బారావు తన అన్న 'స్ప్రూ' వ్యాధితో మరణించడంతో వైద్యం పట్ల ఆకర్షించబడి గొప్ప ఆవిష్కరణలు చేశారు. కోలాచల సీతారామయ్య 'కెమటాలజి' (Chematology) అనే రసాయనశాస్త్ర విభాగానికి ఆద్యుడు, యంత్రాలలో కందెనలకు వుండే ప్రాధాన్యం గురించి శాస్త్రపరంగా వివరించిన మేధావి. ఏటుకూరి బలరామమూర్తి గారి 'ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర' ను కోలాచల రష్యా భాషలోకి అనువదించిన సాహితీకర్త కూడా! ఆయన విజయవాడ సమీపంలోని ఉయ్యూరులో 1899 జులై 15న జన్మించాడు. తిరుమల రామచంద్ర స్వీయచరిత్ర 'హంపీ నుండి హరప్పా దాకా' చదివితే యల్లాప్రగడ సుబ్బారావు ప్రస్థావన; శ్రీశ్రీ 'అనంతం' చదివితే కోలాచల సీతారామయ్య ప్రస్థావన వుంటుంది. అయినా కూడా వారు మరుగునపడిపోయే పరిస్థితి దాపురించింది. 1993 లో 'సైన్స్ రిపోర్టర్' ధారావాహికలో ఈ యిద్దరి గురించి రాసిన ఎస్.పి.కె.గుప్తాగారు కూడా తెలుగువారు కావడం విశేషం. ఆయనే యల్లాప్రగడ మీద జీవిత చరిత్ర వెలువరించారు. 'తెలుగు శాస్త్రవేత్తల నిఘుంటువు' ఒకటి రావల్సిన అవసరం ఎంతైనా వుంది.

2002 లో బయోగ్రాఫికల్ డిక్షనరి ఆఫ్ ఇండియన్ సైంటిస్ట్స్ అనే 1600 పేజీల నిఘంటువు వెలువడింది. ఇందులో 2000 పైబడి శాస్త్రవేత్తల వివరాలున్నాయి. శాస్త్ర సాంకేతిక విషయాలు పరిశీలించినపుడు వారి పరిశోధనా వివరాలుంటాయి. కానీ వారు ఎక్కడ పుట్టారు, వారి జీవిత నేపథ్యం ఏమిటి, వారిలో మనకు లభ్యమయ్యే స్ఫూర్తికరమైన అంశాలు ఏమిటి ? అని తెలిసే అవకాశం వుండదు. నేను 1980-83 లో సత్యసాయి కళాశాలలో చదివే సమయంలో ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమి ప్రదర్శించిన సి.వి. రామన్ జీవిత చరిత్ర చదివే అవకాశం కలిగింది. డా. సూరి భగవంతం ఆంగ్లంలో రాసిన

వంద పేజీలలోపు పుస్తకం అది. నిజానికి సైన్స్, సాహిత్యం రెండూ తెలిసిన వారు యిలా సంక్షిప్త జీవితచరిత్రలు వెలువరిస్తే ఎంతో ప్రయోజనకరం. వార్తాపత్రికలే చదవడంలేదు. ఇవి ఎవరు చదువుతారని భావించవలసిన అవసరం లేదు. గ్రంథస్థం చేసి, అందుబాటులోకి తెస్తే నేడు కాకపోయినా రేపైనా ప్రయోజనం వుంటుంది. కళాశాల గ్రంథాలయంలో రామన్ జీవితచరిత్ర వుంది కనుక నేను చదువగలిగాను, లేకపోతే చదివివుండే వాడినికాను, ఇపుడు మీతో యిలా చెప్పి వుండే వాడినికాను. చారిత్రక ఆధారాలు దాచుకోవడం భారతీయుల లోపం. మరీ ముఖ్యంగా తెలుగువారి విషయంలో – చాలావుంది.

**129.** 'ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర' రాసిందెవరు ?

(1) సి.ఎన్.ఆర్. రావు

(2) ఏటుకూరి బలరామూర్తి

(3) శ్రీ శ్రీ

(4) కోలాచల సీతారామయ్య

**130.** 'బయోగ్రాఫికల్ డిక్షనరీ ఆఫ్ ఇండియన్ సైంటిస్ట్స్' అనే రచన ఎప్పుడు వెలువడింది ?

(1) 2000

(2) 1993

(3) 2002

(4) 1980-83

**131.** 'హంపీ నుండి హరప్పాదాక' రచన ఎవరిది ?

(1) శ్రీ శ్రీ

(2) తిరుమల రామచంద్ర

(3) సూరి భగవంతం

(4) కోలాచల సీతారామయ్య

**132.** 'హిందూ' లో వ్యాసం రాసిన వారు

(1) యల్లాప్రగడ సుబ్బారావు

(2) తిరుమల రామచంద్ర

(3) డా. సి.ఎన్ ఆర్. రావు

(4) ఎస్.పి.కె. గుప్తా

**133.** ఈ క్రింది వారిలో ఎవరి ప్రస్తావన 'అనంతం' లో ఉన్నది ?

(1) ఏటుకూరి బలరామూర్తి

(2) తిరుమల రామచంద్ర

(3) కోలాచల సీతారామయ్య

(4) యల్లాప్రగడ సుబ్బారావు

**134.** సి.వి. రామన్ జీవిత చరిత్రను ఆంగ్లంలో రాసిన వారు ?

(1) శ్రీ శ్రీ

(2) సూరి భగవంతం

(3) కోలాచల సీతారామయ్య

(4) యల్లా ప్రగడ సుబ్బారావు

**135.** 'కెమెటాలజీ' అనే రసాయనశాస్త్ర విభాగానికి ఆద్యులెవరు ?

(1) ఎస్.వి.కె. గుప్తా

(2) శ్రీ శ్రీ

(3) యల్లా ప్రగడ సుబ్బారావు

(4) కోలాచల సీతారామయ్య

**136.** ఉపాధ్యాయుడు నాలుగవ తరగతి విద్యార్థులను ఒక అంశంమీద స్వేచ్ఛగా రాయమని ప్రోత్సహించవచ్చు. అది ఈ క్రింది అంశమైనట్లయితే
(1) సామాజికాంశాలు
(2) జాతీయ సమగ్రత
(3) వ్యక్తిగత జీవితం
(4) పర్యావరణ అంశాలు

**137.** అనియత భాషా అభ్యసనంలో ఈ క్రింది వాటిలో దేనిని చేర్చవచ్చు ?
(1) భాషా ప్రయోగశాల
(2) ఇంటి వాతావరణం
(3) భాషా శిక్షణ కేంద్రం
(4) పాఠశాల

**138.** ముందే చెప్పిన కథను విద్యార్థులను తిరిగి చెప్పమనటం ద్వారా ఉపాధ్యాయుడు ఈ క్రింది అంశాన్ని అంచనా వేయవచ్చు
(1) జ్ఞాపక శక్తి (2) అవగాహన
(3) ఉచ్చారణ (4) స్పెల్లింగ్

**139.** లేఖన వైకల్యం అంటే
(1) Dyslexia (2) Dysgraphia
(3) Dyscalculia (4) Dysphoria

**140.** పఠనం అనేది లిఖిత పుస్తకాన్ని కేవలం ఉచ్చరించటం కాదు. ఈ క్రింది విషయంగా కూడా ముఖ్యమైంది.
(1) ధారాళ వక్తగా మారటానికి.
(2) పుస్తకార్థాన్ని అవగాహన చేసుకోవటానికి.
(3) కొత్త పద సంపదను మరియు వాక్య నిర్మాణాన్ని అభ్యసించటానికి.
(4) కొత్త పదాల ఉచ్చారణలో అడ్డంకులను అధిగమించడానికి.

**141.** ప్రాథమిక తరగతులలో పిల్లలకు మాతృభాషలో విద్యాబోధన జరపాలనే సిఫారసు ఎందుకంటే
(1) ప్రాంతీయ భాషా పురోగతి కొరకు.
(2) సహజ వాతావరణ కల్పన కొరకు.
(3) పిల్లలు కాబట్టి ఏ భాషను కూడా అవగాహన చేసుకోలేకపోవటం.
(4) పిల్లలలో సృజనాత్మకతను పెంపొందింప చేయడం కోసం.

**142.** ఒకటవ తరగతి భాషా పాఠ్య పుస్తకం కథలు పద్యాలతో మొదలై, ఆ తరువాత వర్ణమాలకు వస్తుంది. ఆ పుస్తకం ఏ పద్ధతిని పాటిస్తున్నది ?
(1) క్రింద నుంచి పైకి. (Bottom up approach)
(2) పై నుంచి క్రిందకు. (Top-Down approach)
(3) క్రమ శిక్షణాయుత పద్ధతి (Disciplinary approach)
(4) కరిక్యులమ్ ఫ్రే వర్క్ పద్ధతి (curriculam frame work approach)

**143.** ఈ క్రింది వాక్యాలలో ఏది సరైనది ?
(1) ఒకటవ తరగతి పిల్లలకు ఆంగ్లం ఏ మాత్రం తెలియదు.
(2) పాఠశాలకు పిల్లలు అనుభవాల సంపదతో వస్తారు.
(3) పాఠశాలకు వచ్చినప్పుడు పిల్లలు ఖాళీ పలకల్లాంటి వారు.
(4) పిల్లలకు కొన్ని పదాలను కంఠస్థం చేయమని బోధించటం.

**144.** ఒక విద్యార్థి తన మొదటి భాషను సహజంగా _______.

(1) నేర్చుకుంటాడు
(2) అనుకరిస్తాడు
(3) సముపార్జిస్తాడు
(4) బలోపేతంచేస్తాడు

**145.** గ్రహణ కౌశలం (Receptive skill) అనేది ఈ క్రిందివాటిలో దేని క్రిందికి వస్తుంది ?

(1) శ్రవణం మరియు భాషణం
(2) శ్రవణం మరియు పఠనం
(3) పఠనం మరియు లేఖనం
(4) పఠనం మరియు భాషణం

**146.** ఒక ఉపాధ్యాయురాలు 'విశేషణం' (Adjective) గురించి విద్యార్థులకు వివరిస్తూ వారిలోని ఒక లక్షణాన్ని చెప్పమని అడిగి, ఆ పిదప దాని అర్థాన్ని వివరిస్తుంది. ఈ పద్ధతిని ఏమంటారు ?

(1) అనుగమన పద్ధతి (Inductive Method)
(2) నిగమన పద్ధతి (Deductive Method)
(3) టోటల్ ఫిజికల్ రెస్పాన్స్ (TPR) పద్ధతి
(4) నిమగ్న పద్ధతి (Immerson method)

**147.** నియత (formal) వాతావరణంలో ఉపాధ్యాయుడి సహాయంతో ఏ భాష నేర్చుకోవచ్చు ?

(1) ప్రథమ భాష (First Language)
(2) ద్వితీయ భాష (Second Language)
(3) మాతృ భాష (Mother Tongue)
(4) ఇంటి భాష (Home Language)

**148.** ఒక ఉపాధ్యాయుని పిల్లలకు కొత్త పదాలు నేర్పడానికి వాస్తవ వస్తువులను ఉపయోగిస్తుంది. ఎందుకంటే ?

(1) వస్తువుల ద్వారా మాత్రమే కొత్త పద సంపదను బోధించవచ్చు.
(2) పదాల సరైన స్పెల్లింగును బోధించడానికి సహాయ పడుతుంది.
(3) అభ్యాసకులు పదాలను వాస్తవ జీవితంలోని వస్తువులతో సరిచూసుకుని వారి భాషలో వాడటానికి సహాయపడుతుంది.
(4) పిల్లలకు అమూర్త ఆలోచన చేత కాదు కాబట్టి మూర్త వస్తువు వారి అభ్యసనానికి తోడ్పడుతుంది.

**149.** భాషా పాఠ్య ప్రణాళికలో సాహిత్యాన్ని ఎందుకు చేర్చాలంటే

(1) ఇది బోధన, అభ్యసనానికి సంబంధించి సాధికారిక భాషా మాధ్యమం కనుక.
(2) అభ్యాసకులను విమర్శనాత్మకంగా ఉండేట్లు చేస్తుంది కనుక.
(3) విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించేందుకు దోహదపడుతుంది కనుక
(4) విద్యార్థులు కొత్తపదాలు నేర్చుకునేందుకు దోహదపడుతుంది.

**150.** భాషను బోధించే తరగతి గదిలో కథ చెప్పటం అనేది ముఖ్య పాత్రను పోషిస్తుంది ఎందుకంటే

(1) నీతులను బోధిస్తుంది
(2) వినోదానికి చక్కటి వనరు
(3) అధ్యాపకులు సేదదీరడానికి దోహదం చేస్తుంది.
(4) భాషను మొత్తంగా వివరిస్తుంది.

# SPACE FOR ROUGH WORK

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్- పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/ room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/ rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/ Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***